జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 16 | నవంబర్ | 2025 ♦ పేజీలు : 5


## ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

- ♦ వి సి లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15, ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శనివారం తెలంగాణలోని అన్ని ఇఆర్ ఓలు, ఏఆర్ ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పురోగతి, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఎన్నికల సంబంధిత అంశాలను ఆయన సమీక్షించారు.ఓటర్ జాబితా నవీకరణ, క్లెయిమ్ లుఅభ్యంతరాల

మిగతా 2 లో...



## గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్షముండా

- ♦ రాష్ట్ర గిరిజన, షెడ్యుల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడి
- ♦ బిర్సాముండా 150వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, పీవో, ఎస్పీ

**భద్రాచలం, నవంబర్ 15,ప్రజాజ్యోతి :** గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్షముండా అని తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమం, వికలాంగుల శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని గిరిజన భవనంలో రాష్ట్రస్థాయి జెన్ జాతీయ గౌరవ దివస్ మరియు 150 జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బిర్సా ముండా నాయకత్వంలో బ్రిటిష్ వలస పాలనను కుదిపేసిన ఉలుగులాన్ మహా గర్జన ఇది కేవలం తిరుగుబాటు కాదని, భూమి హక్కులు, సంస్కృతి, స్వేచ్ఛ, గిరిజన గౌరవాన్ని కాపాడేందుకు సాగిన పవిత్ర విప్లవమని వివరించారు. అరణ్యాల భౌగోళిక పరిజ్ఞానాన్ని ఆయుధముల ఉపయోగించాడని, అరణ్యాల భౌగోళిక పరిజ్ఞానాన్ని ఆయుధం లో ఉపయోగించి ప్రజల ఐక్యత నైతిక ధైర్యం స్వేచ్ఛ సంకల్పం ఇవన్నీ కలిసి అజయ్ శక్తిగా మారాయని పేర్కొన్నారు. భగవాన్ బిర్ష ముండా మనకు ఇచ్చిన శక్తి ధైర్యం స్వాభిమానం హక్కుల పోరాటం ప్రభుత్వం కూడా అదే మార్గంలో అదే స్ఫూర్తితో

మిగతా 2 లో...



## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

- యూనిటీ మార్చ్ పాదయాత్రను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15 ప్రజాజ్యోతి:** నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పయనించాలని, అదేవిధంగా నేడు జన్జాతీయ గౌరవ దివస్, బిర్సా ముండ జయంతి జరుపుకోవడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి, ఐక్యత పాద యాత్ర ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న

మిగతా 2 లో...

## మహాలక్ష్మి... మమ్మల్ని కనికరించు....

- ఆర్టీసీ ఉద్యోగులపై పెరుగుతున్న అధిక పనిభారం
- భద్రాచలం డిపోలో గత పది నెలల్లో 30 మందికి అస్వస్థత
- ఇటీవల ముగ్గురికి గుండె పోటు, ఒకరి మృతి
- అర్ధరాత్రి 12 గంటల వరకూ మహిళ ఉద్యోగులకు విధి నిర్వహణ?






**భద్రాచలం, నవంబర్ 15, ప్రజాజ్యోతి :** మహాలక్ష్మీ పథకం ఆర్టీసీ ఉద్యోగుల బ్రతుకు చిత్రాన్నే మార్చివేసింది. ఆర్టీసీ ఉద్యోగులకు పెరుగుతున్న పనిభారంతో వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రయాణీకుల రద్దీతో బస్సులు మొరాయించడం, టైర్లు పంచరవ్వడం , ఓవర్ లోడుతో సమస్యలు ఏర్పడటంతో పాటు

మిగతా 2 లో...

## ఆదీవాసి ప్రజల సంక్షేమం,అభివృద్దే మా ప్రధాన లక్ష్యం

- అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్
- ♦ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటాం -భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్




**చర్ల, నవంబర్ 15 (ప్రజా జ్యోతి):** చర్ల మండలంలో శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్రసరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు,కిష్టారంపాడు,వీరాపురం, రాళ్ళపురం,తిమ్మిరిగూడెం,కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో ఓఎస్డి నరేందర్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,సి ఆర్ పీ ఎఫ్ 141బి యెన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్లసీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల

మిగతా 2 లో...

## నవభారత నిర్మాణం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్



(మొదటి పేజీ తరువాయి... )

మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత(ఆత్మ నిర్భర్భారత్) ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేరా యువభారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం మేరా యువ భారత్ ఆధ్వర్యంలో యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడే ఒక కార్యక్రమం అని అన్నారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని అన్నారు. ప్రతీ జిల్లా వ్యాప్తంగా యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.షేక్ అబ్దుల్ రెహ్మాన్, డి.వై.స.ఓ పరంధామ రెడ్డి, ఎన్.సి.సి నయీబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డా.వేముల కామేశ్వరరావు, ఇడి కాలేజీ ప్రిన్సిపాల్ పి.పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ , ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి.భిక్షపతి,కో-కన్వీనర్ బి.గోపికృష్ణ, బి.ప్రభాకర్ రెడ్డి , జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ , మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక తీవ్ర సవరణపై సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి... )

పరిష్కారం, ఫీల్డ్ ధృవీకరణ, డేటా ఎంట్రీ ఖచ్చితత్వం వంటి ముఖ్య అంశాలపై సీఈఓ అధికారులు నివేదికలు సమర్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుబడి




అమలు చేయాలని, ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, జాగ్రత్త, సమయపాలన పాటించాల్సిందే అని ఆయన సూచించారు. స్పెషల్ ఇంటెన్సీ రిజర్వేషన్ కు సంబంధించిన పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేసి, ఓటర్ జాబితా నాణ్యతను మరింత మెరుగుపర్చే దిశగా పనిచేయాలని సీఈఓ ఆదేశించారు. ఖచ్చితమైన, లోపరహిత ఓటర్ జాబితా ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, ఎలక్షన్ ట్రయినర్ పూసపాటి సాయి కృష్ణ, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల కోసం చిన్నతనంలోనే ఆంగ్లేయులతో పోరాడిన మహోన్నత వ్యక్తి బిర్షముండా





(మొదటి పేజీ తరువాయి... )

పనిచేస్తుందని ప్రతి గిరిజన కుటుంబం భద్రంగా జీవించాలని గౌరవంగా ఎదగాలని అభివృద్ధి అవకాశాలు అన్నారు. అనంతరం నీట్ మరియు జేఈఈ లో ఉత్తమ ఫలితాలు సాధించి వేరువేరు చోట్ల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లాప్టాప్ లు అందించారు. విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సంస్కృత కార్యక్రమాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, గిరిజన సంక్షేమ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, టి సి ఆర్ టి ఐ డైరెక్టర్ సమజ్వాల, అసిస్టెంట్ డైరెక్టర్ పివి పద్మ, జిఎం శంకర్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరవ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ♦ ఐటీడీఏ అభివృద్ధి పనులపై మంత్రి, కలెక్టర్ సమీక్ష

ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలపై జిల్లా మరియు యూనిటీ అధికారులతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రతి పాఠశాలలకు సమస్యలు లేకుండా చూస్తామని, విద్య పరంగా ఎన్ని నిధులైన కేటాయిస్తామని అన్నారు. జెసి మరియు ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారి నుండి ప్రతి ఒక్కరూ 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని పాఠశాలలను తనిఖీ చేసి పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రతి పాఠశాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించేలా చూడాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు విద్యా వైద్యం, స్కిల్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్, మ్యూజియం అభివృద్ధి, ఉద్దీపకం, ఫారెస్ట్ పోడు భూముల సమస్యలు, గిరిజన గ్రామాలలో ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు నెలకొన్న సమస్యల గురించి ఐటీడీఏ పీవో బి రాహుల్ మంత్రి దృష్టికి తీసుకొని పోయారు.

## ఆదీవాసి ప్రజల సంక్షేమం,అభివృద్దే మా ప్రధాన లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి... )

ప్రజలకు నెస్లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,సి ఆర్ పీ ఎఫ్ 141బి యెన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు .

## మహాలక్ష్మి... మమ్మల్ని కనికరించు....

(మొదటి పేజీ తరువాయి... )

కీలక మార్గాల్లో రద్దీకి అనుగుణంగా బస్సులు తిప్పపోవడంతో ఉన్న బస్సులనే అదనంగా తిప్పుతుండటంతో ఉద్యోగులపై భారం రోజు రోజుకు పెరిగిపోతోంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం మార్గాల్లో మూడు మస్టర్ల విధానం తొలగించడంతో పని భారం పెరిగి వారి ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన చెందుతున్నారు. గడిచిన పది నెలల కాలంలో భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలో 30 మంది ఉద్యోగులు అస్వస్థతకు గురికాగా, ఇటీవల ముగ్గురు ఉద్యోగులకు గుంపోటుకు సైతం గురవగా అందులో ఒకరు మృతి చెందగా, మరొకరు హైదరాబాద్ లో చికిత్స తీసుకున్నారు. ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు నిర్వహణలో భాగంగా భద్రాచలం డిపో నుంచి ఇతర డిపోలకు వెళ్లిన క్రమంలో అక్కడ డిపోలు ఇస్తున్న విశ్రాంతి గదుల్లో మౌళిక సదుపా యాలు పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల కూడా పలువురు ఉద్యోగులు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలుస్తోంది.

### ♦ ఉన్నతాధికారులిచ్చిన హామీ అటకెక్కిందా?

భద్రాచలం ఆర్టీసీ డిపోకు చెందిన టిమ్స్ , డ్రైవర్లు తమకు మూడు మస్టర్లు ఇవ్వాలని, లేనిప క్షంలో అదనపు డ్రైవరును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టిమ్స్ డ్రైవర్ల ప్రతినిధులతో ఖమ్మం, కరీంనగర్ కు చెందిన ఆర్టీసీ ఉన్నతాధికారులు ఖమ్మంలో చర్చలు నిర్వహించి, మూడు మస్టర్లు ఇస్తామని, మూడు సర్వీసులు పునరుద్ధరిస్తామన్నారు. ఆ తర్వాత మరో నాలుగు సర్వీసులు కూడా ఇస్తామని వారికి హామీ ఇచ్చిన ట్లు ఉద్యోగ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ హామీ ఇచ్చి రెండు నెలలు దాటినా అమలు కాకపోవడంతో ఉన్నతాధికారులు ఇచ్చిన హామీ అటకెక్కిందా అన్న అనుమానాలు వారిలో వ్యక్తమవుతున్నాయి.

### ♦ మహిళా ఉద్యోగులకు తప్పని అవస్థలు

ఆర్టీసీలో మహిళా ఉద్యోగులకు సైతం అవస్థలు తప్పడం లేదనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తు న్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో మహిళలు 8.30 గంటలకే తమ విధులు పూర్తి చేసి ఇంటికి వెళ్లేలా ఉండేదని ఉద్యోగులు పేర్కొం టున్నారు. కాగా ఇటీవల కాలంలో అర్ధరాత్రి 12 గంటల వరకు మహిళా ఉద్యోగులు విధులు నిర్వ హిస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు భద్రాచలం ఆర్టీసీ డిపో పరిధిలో సమస్యలను పరిష్కరించేలా సత్వ రమే చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఉద్యోగులు కోరుతున్నారు.

# "మెగా జాబ్ మేళా" ఏర్పాట్లును పరిశీలించిన డైరెక్టర్, జీఎంలు





**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 15 – ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఆదివారం జరిగే మెగా జాబ్ మేళా ఏర్పాట్లను డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్స్) కె.వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పరిశీలించారు. శనివారం ఆర్టిసి బస్టాండ్ ప్రక్కన ఉన్న కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, కొత్తగూడెం ఏరియా సింగరేణి సహకారం తో ప్రారంభం అయ్యే "మెగా జాబ్ మేళా" ఏర్పాట్లు ను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేశారు. అనంతరం సింగరేణి డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కె వెంకటేశ్వర్లు, సి.పి.ఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా లు మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యే టప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు గారితో పాటు సి.పి.ఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కె వెంకటేశ్వర్లు, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్ ఇతర సంబంధిత కొత్తగూడెం, కార్పొరేట్ అధికారులు పాల్గొన్నారు.

# పీఎం ఆవాస్ యాప్ ఆన్లైన్ ప్రక్రియ పరిశీలించిన ఎంపీఓ

- మండలంలో జరుగుతున్న శానిటేషన్ పనులు, నర్సరీలు పరిశీలన



**పినపాక,నవంబర్ 15(ప్రజాజ్యోతి):** పేదలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహాలను అందించడం లక్ష్యంగా పీఎం ఆవాస్ యాప్ లో ఆన్లైన్ చేస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన పినపాక మండల పరిధిలో చెగర్సల, దుగినేపల్లి, జానంపేట, పాండురంగాపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సెక్రెటరీ తో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎం ఆవాస్ యాప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా, అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దుగినేపల్లి, జానంపేట జిపి లలో నర్సరీ ఇలాంటి పరిశీలించారు. రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని జానంపేటలో పరిశీలించారు. చెగర్సల గ్రామంలో డంపింగ్ యార్డ్ పరిశీలించారు. సెక్రటరీలు తమ విధులలో అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఖాజా హుస్సేన్, ఆదినారాయణ, సాంబశివరావు, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్ జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నాం

- తహసిల్దార్ గోపాలకృష్ణ



**పినపాక,నవంబర్ 15(ప్రజాజ్యోతి):** సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్(ముందస్తు పరిశీలన సర్వే) జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నామని పినపాక తహసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. శనివారం నుండి ప్రారంభమైన సర్వేను ఆయన పినపాక మండలం ఈ బయ్యారం, పినపాక, తోగుడెం గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027లో నిర్వహించే జన గణన కోసం ముందస్తు సర్వే నిర్వహించేందుకు దేశ వ్యాప్తంగా నాలుగు చార్జ్ మండలాలను ఎంపిక చేయగా, ఇందులో పినపాక మండలం ఒకటన్నారు. ముందస్తు సర్వే పూర్తిగా డిజిటలైజేషన్ ద్వారా జరుగుతుందన్నారు. గతంలో జన గణన మ్యాప్ల ద్వారా జరిగేదన్నారు. ప్రస్తుతం డిజిటల్ లేఅవుట్, హెచ్ఎల్ఓ యాప్ ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. ఈ సర్వే కోసం ఈ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేసామని తెలిపారు. శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఈ నెల 15(శనివారం) నుంచి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జియో ట్యాగింగ్ చేస్తున్నారని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసిన ఇంట్లోని వసతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జనవరి, ఏప్రిల్ మధ్య కాలంలో కుటుంబ సభ్యుల వివరాలపై సర్వే చేయాలన్నారు. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ముందస్తు సర్వేను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. సర్వే నిర్వహణలో వచ్చే సందేశాలు, సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు టెక్నికల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సర్వేలో తలెత్తిన సమస్యలను టెక్నికల్ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ముందస్తు సర్వేను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బరాజు, స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష, కుమారి హరిత, ఏ వినయ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన - ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి,నవంబర్15,ప్రజాజ్యోతి:** మండలంలోని కోయగూడెం (ప) గంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకుని గృహప్రవేశం కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులను ఇందిరమ్మ లబ్ధిదారుడు ఆహ్వానించారు. శని వారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని సందర్శించారు. అనంతరం లబ్ధిదారి కుటుంబం ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ ఉమా దంపతులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



**చర్ల, నవంబర్ 15 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శని వారం తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ , మార్కెటింగ్ , కో–ఆపరేటివ్ ,& టెక్స్టైల్స్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్ల మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు, అనంతరం చర్ల మండలకేంద్రంలో వున్న గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, చర్ల పీ ఏ సి ఎస్ చైర్మన్ పరచూరి రవి కుమార్ , నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, బందారు రామకృష్ణ, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, గుండేపూడి భాస్కర్ రావు, చీమకుర్తి వీరభద్రం, ఇందల బుచ్చిబాబు, విజయ నాయుడు, మేడిచర్ల వీరకుమార్, బండి వేణు తోటమల్ల వర ప్రసాద్, సుందరి సురేష్, మాజీ ఎంపీటీసీ మడకం పద్మజ, ఆవుల పుల్లారావు, పటేల్ వెంకటేశ్వర్లు, పుగాకు సత్తిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్ద రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీకి ఉపయోగించు 750లీటర్ల పానకం ధ్వంసం



**బూర్గంపహాడ్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** బూర్గంపహాడ్ గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డున కొత్తగూడెం జిల్లా అబ్కారీ టాస్క్ ఫోర్స్ ఎస్సై గౌతమ్, తన బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. కాగా నాటు సారా తయారీకి ఉపయోగించే 15డ్రమ్ముల తవుడు–పంచదార పానకాన్ని (750లీటర్లు) స్వాధీన పర్చుకుని సంఘటన స్థలం నందే పారబోసి, డ్రమ్ములు ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిఎఫ్ సిబ్బంది రామకృష్ణగౌడ్, గురవయ్య, సుమంత్, రమేష్ పాల్గొన్నారు.

# కమ్మ వారి కార్తీకమాస వన సమారాధనకు ఆహ్వానం



**టేకులపల్లి,నవంబర్15,ప్రజాజ్యోతి:** కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో ఆదివారం జరిగే కమ్మవారి కార్తీక వన సమారాధనకు టేకులపల్లి మండలంలోని కమ్మ కులస్తులు అందరు తరలిరావాలని కొత్తగూడెం కమ్మ సంఘం ప్రతినిధులు బిక్కసాని నాగేశ్వరరావు, మాచవరపు కోటేశ్వరరావు, కూలిపూడి జగన్ లు కోరారు. టేకులపల్లి కమ్మ సంఘం సభ్యులను శనివారం వారు కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం సభ్యులు గుడిపూడి సత్యనారాయణ, గుడిపూడి మోహన్ రావు, తోటకూరి నరసింహారావు, ఏలూరి రవి, నెల్లూరి సత్యం, జాలాది అప్పారావు, ఏపూరి సీతయ్య, మామిళ్లపల్లి శ్రీనివాస్, రాయల అన్వేష్, కందుల వెంకటేశ్వర్లు, ఉన్నం దాసయ్య, తోటకూరి సతీష్, సుడిగాలి వెంకన్న, బొగ్గారపు అజయ్ పాల్గొన్నారు.

## విఓఏ ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ ఉపాధ్యక్షుడిగా దొడ్డి రాము

- జిల్లా కమిటీ సభ్యుడిగా పాయం నాగేశ్వరరావు ఎంపిక.



**ఆళ్ళపల్లి. నవంబర్15. ప్రజా జ్యోతి:** శుక్రవారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేజ్ ఆర్గనైజర్ అసోసియేషన్ (విఓఏ) ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) 4వ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆళ్లపల్లి మండల విఓఏ అధ్యక్షుడు దొడ్డి రామును విఓఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. అలాగే, పాయం నాగేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ నియామకాలు రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు పద్మల ఆధ్వర్యంలో జరిగాయి తెలిపారు.

## కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జేఏసీలో పాల్వంచ వాసులకు కీలక బాధ్యతలు

- జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15, ప్రజా జ్యోతి:** కొత్తగూడెం జిల్లా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీలో పాల్వంచకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రాజకీయ, ఇతర వర్గాలలో చురుగ్గా ఉన్న పలువురికి జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కమిటీ వివరాలను వెల్లడించారు. జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులుగా భూక్య రమేష్ రాథోడ్, బానోత్ రాములు, ప్రధాన కార్యదర్శులుగా బానోత్ బాలు నాయక్, భూక్య చందు నాయక్, జేఏసీ కో కన్వీనర్లుగా గుగులోత్ భద్రు నాయక్, బానోత్ భరత్, భట్టు మంజుల, తేజావత్ రాములు నాయక్, శంకర్ సాధు, బానోత్ నాగేశ్వరరావు, బాబులాల్ నాయక్, సపావట్ బాలకృష్ణ భూక్య గిరి ప్రసాద్ , భూక్య శంకర్ , బాదావత్ నాగేశ్వరరావు , ఆంగోత్ బాలాజీ , జరుపుల పరమేష్ ,నియమించినట్లు తెలిపారు. బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి



**బూర్గంపహాడ్,నవంబర్15 (ప్రజా జ్యోతి ):** రోడ్డు ప్రయాణం చేసే వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని బూర్గంపహాడ్ అదనపు ఎస్ఐ నాగభిక్షం అన్నారు. మండలంలోని సారపాక ప్రధాన రహదారి పై శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించి రోడ్డుపై ప్రయాణం చేయాలన్నారు. వాహనాలను నిర్ణీత వేగంలో నడపాలని తెలిపారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని అన్నారు.నిబంధనలను పాటించకపోతే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ వెంట ట్రైనీ ఎస్ఐ దేవ్ సింగ్, కానిస్టేబుల్ మంగిలాల్ ఉన్నారు.

# చిరాగ్ ఫౌండేషన్ విద్యార్థులకు పుస్తకాల వితరణ

- పుస్తకాలు వితరణ చేసిన ఎన్నారై సంస్థ



**జూలూరుపాడు నవంబర్ 15, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరు పాడు నందు పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను 42 మందికి వితరణ చేసినారు పదవ తరగతి లో మంచిమార్కులతో పాస్ అవ్వటానికి చక్కటి స్టడీ మెటీరియల్లు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు సుమారుగా 12 వేల రూపాయల విలువ కలిగినటువంటి స్టడీ మెటీరియల్ను చిరాగ్ ఇంటర్నేషనల్ ఎన్నారై సంస్థ వారు కొత్తగూడెం వారు ఆ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతమ్మ, సంధ్యారాణి వారి యొక్క ప్రోత్సాహంతో మా పాఠశాల ఉపాధ్యాయురాలు సురపనేని శాంత కుమారి సహకారంతో ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సులభతరమ్మగా పాస్ అవుటకు ఎంతగానో ఉపయోగపడతాయని, ప్రధానోపాధ్యాయులు తమ సందేశాన్ని విద్యార్థినీ విద్యార్థులకు తెలుపుతూ కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని సంపాదించి చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకునేలా భవిష్యత్తులో ఎదగాలని నలుగురికి సహాయపడాలని సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని భవిష్యత్తులో తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గ్రామానికి చక్కటి పేరు తీసుకురావాలని భవిష్యత్తులో మీరు ఎదిగి నలుగు కి సహాయప దేల గుణం ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు ఉపదేశించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి .లక్ష్మీనరసయ్య, సీనియర్ సహా ఉపాధ్యాయులు రామ శెట్టి శ్రీనివాసరావు , నిమ్మగడ్డ ఉమా ,సూరపనేని శాంత కుమారి , నంద్రు గురుమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర్లు , ఉమా మహేశ్వరి , లలితా ,అరుణకుమారి ,బోడా కృష్ణ , ప్రతాప రెడ్డి, ఉదయ సేత్ ఉపేంద్రమ్మ, పాల్గొని ఫౌండేషన్ వారికి అభినందనలు తెలియ చేసినారు.

## ఆహారం ఆరోగ్యం పై అవగాహన

- ఆరోగ్య జీవన యాత్ర సభ్యుల మోటివేషన్.
- యోగ సభ్యులకు సన్మానం.



**జూలూరుపాడు నవంబర్ 15,(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కు చెందిన ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు ప్రజల్లో ఆహారం ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ నివారణ పై గత కొంతకాలంగా అవగాహన కల్పిస్తున్నారు అందులో భాగంగానే మండల వ్యాప్తంగా ఉన్న స్కూళ్లను ఎంచుకొని స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఆహారపు అలవాట్లు ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ ఉపయోగంపై కలిగే నష్టాలపై వివరించారు ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు బోసు ఆహారం వ్యాయామాలపై విద్యార్థులకు వివరించారు పౌష్టికాహారం లో తృణధాన్యాలు నానబెట్టిన విత్తనాలను ఆహారంలో చేర్చుకోవాలని పిండి పదార్థాలతో పాటు పీచు పదార్థాలు సైతం తీసుకోవాలని అన్నారు ఆహారంతో పాటు నిత్యం ఒక గంట ఆరోగ్యానికి కేటాయించి వాకింగ్ యోగ ధ్యానం లాంటివి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు అందుకు విద్యార్థులకు కొన్ని యోగాసనం వేసి చూపించారు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని చెట్లు లేకపోవడంతో పర్యావరణం పాడైపోతోందని అకాల వర్షాలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని పర్యావరణాన్ని కాపాడుకోవడమ్ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పుట్టినరోజు కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని బండ్ల వెంకట్ అన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంతో భవిష్యత్ తరానికి ఎన్ని ముప్పు ఏర్పడుతుందని అందుకోసం సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించవద్దని స్టీల్ ప్లేట్లు గ్లాసులను ఉపయోగించాలని. కూరగాయలకు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరు గుడ్డ సంచలన తీసుకుని వెళ్లే విధంగా చూడాలని పేపర్ ప్లేట్లు పేపర్ గ్లాసులు ప్లాస్టిక్ గ్లాసులను సాధ్యమైనంత వరకు తగ్గించి ప్రయత్నం చేయాలని విద్యార్థులకు ప్లాస్టిక్ నివారణ మహా యజ్ఞాన్ని తలపెట్టిన ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ అన్నారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబు యోగ సభ్యులను సన్మానించారు. బుడెన్ పాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కనీస వేతనం ఇచ్చేంతవరకు పోరాటాలను ఉధృతం చేయాలి

- రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్
- ఐకెపి వి ఏవో నూతన కమిటీ ఎన్నిక
- అధ్యక్షురాలుగా పద్మ,కార్యదర్శిగా కృష్ణవేణి

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 15, ప్రజా జ్యోతి:** ఐకెపి వివో ఏ లకు పని భారం పెంచి పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా కేవలం 5000 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, కనీస వేతనం ఇచ్చే వరకు పోరాటాలకు సిద్ధం కావాలని ఐకెపి వివోఏ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ పిలుపునిచ్చారు ,ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా నాలుగో మహాసభ శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లకు పని భారం పెరిగిందని, సంబంధంలేని అనేక పనులు చేయిస్తున్నారని, ఆన్లైన్ సంబంధించిన పరికరాలు ఇవ్వకుండా ఆన్లైన్ పనులు చేయిస్తున్నారని ,ఇచ్చే జీతం తక్కువ, పని భారం ఎక్కువైందని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు వివో ఏలకు కనీస వేతన 26,000 ఇవ్వాలని అర్హులైన వివో ఏ లను సీసీలుగా గుర్తించాలని, ట్యాబులు నెట్ సౌకర్యం కల్పించాలని, వివోఏ లకు సంబంధం లేని పనులు చేయించరాదని ఈఎస్ఐపిఎఫ్ రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు , మహాసభ అనంతరం ఐకెపి వి ఏ వో ల తెలంగాణ నూతన కమిటీని ఎన్నుకున్నారు, అధ్యక్షురాలుగా జిలకర పద్మ జిల్లకేంద్రం కార్యదర్శిగా కృష్ణవేణి దుమ్ముగూడెం కోశాధికారిగా చంద్ర భద్రాచలం లీలా ఉపాధ్యక్షుగా నాగరాజు దుమ్ముగూడెం రాము ఆళ్ల పెల్లి రోజా పాల్వంచ సహాయ కార్యదర్శిలుగా రేష్మ లక్ష్మీదేవి పెల్లి చంద్రకళ టేకులపల్లి వెంకటలక్ష్మి సుల్తానా ఇల్లందు చంద్రకళ టేకులపల్లి ధనలక్ష్మి ధనలక్ష్మి దమ్మపేట అనురాధ చర్ల 23 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు, ఈ మహాసభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య, రమాదేవి, నాగేంద్రమ్మ, వెంకటలక్ష్మి ,చంద్రకళ, నాగేశ్వరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు.




## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

**భద్రాచలం, నవంబర్ 15,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామివారి ఆలయంలో శనివారం స్వర్ణ తులసార్చన సేవ నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం గావించారు. అలాగే సికింద్రాబాద్ కు చెందిన పున్న రూప భద్రాద్రి దేవస్థానం నిత్యన్నదానం నిమిత్తం రూ.1,01,116 విరాళంగా అందించారు.



# వనవాసీ విద్యార్ధులకు చలికోట్లు వితరణ





**చర్ల, నవంబర్ 25 :(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చర్ల లోని రాహుల్ విజ్ఞాన్ పదవ తరగతి విద్యార్థులు తమ పాకెట్ మనీ నుండి చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయం విద్యార్ధులకు చలి కోట్లు, టవల్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్ష తన జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ వర్మరాజు విద్యార్ధులను ఉద్దేసించి మాట్లాడుతూ పెద్దలు, ఉపాధ్యాయులు అందచేస్తున్న సూచనలు, సలహాలను విద్యార్దులు జాగ్రత్తగా గమనించి వాటిని పాటించడం ద్వారా ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. తమతో పాటు రాహుల్ విద్యాలయం విద్యార్దులకు పాఠశాల వ్యవస్దాపకులు డాక్టర్ డిఎన్ కుమార్ – ప్రతిభ దంపతులు ఆదర్శనీయులని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన చర్లలోని విద్యార్దులకు ఉత్తమ విద్యను అందచేసేందుకు 2000 సంవత్సరంలో పాఠశాలను ప్రారంబించి ఇక్కడి వారికి నాణ్యమైన విద్యను అందచేస్తున్నారని తెలిపారు. పాఠశాలలో అనేకమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారని వివరించారు. పాఠశాల విద్యార్దులు చేస్తున్న సేవా కార్యక్రమంకు డాక్టర్ దంపతులు సంతోషం వ్యక్తం చేసారని తెలిపారు. డి ఎన్ కుమార్ దంపతులు విద్యా, వైద్య రంగంలో అందించిన సేవల స్ఫూర్తితో ముందుకు సాగుదామని, మనం సంపాదించిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు సహాయం చేస్తే సంతృప్తి నిస్తుందని, నేడు విద్యార్దులు చేపట్టిన కార్యక్రమం సంతోషం కలిగించిందని అన్నారు. మరోసారి పాఠశాల విద్యార్దులనందరినీ సేవా కార్యక్రమంలో బాగస్వాములను చేస్తామని విద్యార్దుల హర్షద్వానాల నడుమ ప్రకటించారు. నిలయ కమిటీ అధ్యక్షుడు తాటి పాపారావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్దులు, అనాదలు, సింగిల్ పేరెంట్స్ ఉన్న విద్యార్దులను గ్రామానికి ఒకరు లేదా ఇద్దరినే తమ నిలయంలో చేర్చుకుని వారిని క్రమపద్ధతిలో పెరిగి సమాజానికి ఉపయోగపడేవారిగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. నిలయ కమిటీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందని ఫలితంగానే విద్యార్దులు ప్రైవేటు బాట పడుతున్నారని అన్నారు. పేదవాడిని నాణ్యమైన విద్య అందినపుడే సదరు విద్యార్దికి న్యాయం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్దులను తమ వసతిగృహంలో చేర్పించుకొని దారి తప్పకుండా క్రమశిక్షణ గల విద్యార్దులుగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. విద్యార్దులు జీవితంలో స్దిరపడిన తర్వాత సమాజసేవను అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. గతంలో కూడా రాహుల్ విద్యాలయం వారు తమ విద్యార్దులకు ఆట వస్తువులను అంచేసారని గుర్తుచేసారు. వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ తమ సంస్ద ద్వారా చదువు మానేసిన డ్రాపవుట్స్ కు విద్యాబుద్దలు నేర్పుతున్నామని వెల్లడించారు. గిరిజనుల కొరకు 1952 లో ఉమ్మడి మధ్యప్రదేశ్ లోని జస్ పూర్ లో ఆరుగురు విద్యార్దులతో ప్రారంభమైన సంస్ద నేడు 254 ఆవాలను ఏర్పాటు చేసి వేలమంది విద్యార్దులకు వసతి కల్పిస్తోందని వెల్లడించారు. రాహుల్ విజ్ఞాన్ విద్యార్దులు చిన్ననాటి నుండే సేవా భావం కలిగి ఉండటం అబినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయకమిటి సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, పోలిన రమాదేవి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, రాహుల్ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ ఎంవిఎల్ నర్సింహారావు, ఉపాద్యాయులు సునీత, బోస్, మాధురి, ఉస్మాన్, శ్రీదర్ బాబు, సౌజన్య, ఆనంద్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకలు



**చర్ల, నవంబర్ 15:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం శ్రీ భగవాన్ బీర్స ముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భగా చర్ల ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి. రామకృష్ణ మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలకు భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ ప్రకటించింది.18 వ శతాబ్దంలో ఆదివాసులపై ఆంగ్లేయులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి తెరలేపిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకుడు బిర్సా ముండ అని ఆదివాసుల హక్కులు మనవే మా రాజ్యం అనే నినాదంతో ఆదివాసి మొదటి స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు చెందారు అని ఆ మహనీయుడిని గుర్తు చేసుకుంటూ యువత ఉద్యమం చేయాలని భారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి అని ఆయన చూపిన ధైర్యం నిస్వార్ధ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం అని ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేస్తున్నాము అని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం. రామకృష్ణ. నూగూరు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప. శ్రీనివాస్ ఆదివాసి మహిళా నాయకురాలు భీరబోయిన. రాణి గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్. ఆదివాసి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప. ప్రకాష్ తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం. కన్నారావు మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ శ్యామల. లక్ష్మణ్ ఆదివాసీనియర్ ఉద్యమకారులు. యాలం. నరసింహారావు కారం.విజయ్ పొడెం.జగదీష్ బిరబోయిన. శేఖర్ మడకం. రాజశేఖర్. తాటి. శ్రీను ఇరుప.రామకృష్ణ కనితి కనితి.శ్రీను యలగాల. త్రిమూర్తులు. యలకం. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీర్స ముండా 150వ జయంతి వేడుక



**చర్ల, నవంబర్ 15:(ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో శనివారం చర్ల మండలం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉంజుపల్లి హాస్టల్ లో బిర్స ముండ 150 వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పీ జి హెచ్ ఏం ప్రధానోపాధ్యాయులు గొంది విగ్నేశ్వరరావు మాట్లాడుతూ జార్ఖండ్ రాష్ట్రంలో జన్మించినటువంటి బీర్స ముండా ఆదివాసుల హక్కుల కోసం ఆదివాసుల చట్టాలు కోసం బ్రిటిష్‌వాళ్ళ మీద తిరగబడిన ఆదివాసి ముద్దుబిడ్డ అని అలాగే తన దేశం కోసం మతమార్పిడులు చేస్తున్న బ్రిటిష్‌వాళ్ళ పై తిరగబడిన మన్యం వీరుడు బిర్స ముండ అని ప్రతి ఒక్క విద్యార్థి చరిత్ర తెలుసుకోవాలని అన్నారు . సోయం రాజారావు మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళ అరాచకాలను చిన్న వయసులోనే తిరగబడి ఆదివాసుల హక్కులు, అన్యాయాలను పోరాడిన వీరుడు ప్రతి ఒక్క వీరుడు స్వేచ్ఛగా బతకాలని ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మన్యం వీరుడు బిర్స ముండా అని అన్నారు . జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలను చూడలేక ఎదురు తిరిగిన బిర్సా ముండా ధైర్య సాహసాలను విద్యార్థులకు తెలియజేస్తూ గత చరిత్ర పోరాటాలను విశ్లేషిస్తూ విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గొంది విఘ్నేశ్వర రావు పీ జి హెచ్ ఏం , సోయం రాజారావు మాజీ జెడ్పిటిసి, బెండ బోయిన సత్యనారాయణ ,ఏ టి ఏ రాష్ట్ర నాయకులు జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ, శ్యామల రామారావు, ఇరప అంజిబాబు, గొంది శోభన్ కొమరం కోటేశ్వరరావు, యెన్ బాబురావు సున్నం కామేశ్వరరావు, శ్యామల బాలకృష్ణ,,పసుల శ్రీను మహిళా మణులు దేశ దనలక్ష్మి, కారం శ్రీదేవి, కె స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నంపాడు, యర్రంపాడులో వైద్య శిబిరం



**చర్ల, నవంబర్ 15: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న చెన్నంపాడు యర్రంపాడు గ్రామాల్లో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు . గ్రామంలో ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు చేయించడం జరిగింది.ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ ఎవరికైన జ్వరాలు వస్తే ఆశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి కి రావాలి అని అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని అన్నారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవాలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని అన్నారు .గర్భిణి స్త్రీలకు పరీక్షలు చేసారు .ఈ వైద్య శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న ఎనిమిది మందికి ఆర్ డీ టి మలేరియా పరీక్షలు చేయగా వారికీ మలేరియా లేదని వారికి మాములు జ్వరంగా నిర్దారించి మందులు ఇవ్వడం జరిగింది 63 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు .ఈ కార్యక్రమంలోడాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, బాబురావు హెచ్ ఈ ఓ,సంధ్య ఎమ్ హెల్ హెచ్ పి, కవిత ఏ ఎన్ ఎమ్, సుబ్బారావు ,వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్ మడకం దేవి ముసికి సోమమ్మ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# సీనియర్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ మృతి



**భద్రాచలం, నవంబర్ 15,ప్రజా జ్యోతి :** భద్రాచలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ షరీఫ్ (52) అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మరణ వార్త భద్రాచలం పట్టణంలోని అన్ని వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.పలు దశాబ్దాలుగా భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఫోటోగ్రఫీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన షరీఫ్, తన క్యామరాతో అనేక సామాజిక, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఫోటోగ్రఫీలో తనదైన శైలిని అలవర్చుకుని ఎన్నో ప్రత్యేక క్షణాలను లెన్స్‌లో బంధించి భద్రాచలం ఏజన్సీ ఖ్యాతిని ప్రపంచానికి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు.అనేక రాష్ట్రాలు, అంతర్జాతీయ స్థాయికి కూడా ఫోటోగ్రఫీ ద్వారా భద్రాచలాన్ని పరిచయం చేసిన షరీఫ్, తన పనితనంతో యువ ఫోటోగ్రాఫర్లకు ప్రేరణగా నిలిచారు. కష్టాల్లో ఉన్న కుటుంబాల కథలు, సామాజిక సమస్యలు, భద్రాచలం ఆచార–సంప్రదాయాలు, గిరిజన ప్రాంతాల విశిష్టత ఏ అంశమైనా ఆయన కెమెరా ముందు జీవం పోసుకున్నట్లు గుర్తుచేస్తున్నారు సహచరులు.షరీఫ్ ఆకస్మిక మృతితో భద్రాచలం ఫోటోగ్రాఫర్ల సంఘం తో పాటు పట్టణ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు . రాష్ట్రంలోని అనేక చోట్ల ఆయన్ను అనుసరించిన ఫోటోగ్రాఫర్లు సోషల్ మీడియాలో ఆయనపట్ల శ్రద్ధాంజలి ఘటించారు .మిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు షరీఫ్‌ను హృదయపూర్వకంగా స్మరించుకుంటూ “సహాయం చేయడంలో ముందుండే మనిషి... ఎప్పుడూ నవ్వుతూ అందరిని ఉల్లాసంగా ఉంచేవారు... పర్ఫెక్ట్ ప్రొఫెషనల్, గొప్ప మనసున్న స్నేహితుడు...” అంటూ కన్నీటి నివాళులు అర్పించారు.సందర్శనార్ధం భద్రాచలం లోని అయన స్వగృహం నందు ఉంచి అనంతరం అంత్యక్రియల నిమితం కుటుంబ సభ్యులు విజయవాడ కు తీసుకోని వెళ్లారు